Surya 05/01/14



# నుమాయిష్‌కు మెట్రోరైలు

సిటీబ్యూరో, మేజర్‌న్యూస్ : నుమాయిష్‌కి మెట్రోరైలు చేరింది. ఇదేంటి మెట్రోరైలు వచ్చేసిందా..అనుకుంటున్నారా...అదేమికాదు..! నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లోని ఆల్ ఇండియా ఎగ్జిబిషన్‌లో హైదరాబాద్‌మెట్రోరైలు స్టాల్‌ను శనివారం సాయంత్రం ప్రారంభించారు. అజాంత గేటు ఎదురుగా హెచ్‌ఎంఆర్ స్టాల్ ఇకనుంచి నుమాయిష్‌లో సందర్శకులకు దర్శనమివ్వనుంది. ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ ఎస్.కె.జోషి హెచ్‌ఎంఆర్ స్టాల్‌ను ఆవిష్కరించారు.

